

# గట్టుతెగిన వాగు

చందు సోంబాబు

"ష్!...."

"ఏమిటి!"

"అటు చూడు."

"వరహాల రాజు!"

"అవును."

"అవును."

"చూస్తే ప్రాణం తీస్తాడు."

"తప్పేం చేశావని?"

"నీతో రిక్షా ఎక్కడం తప్పు కాదా?"

"మనం స్నేహితులం!"

"కాని వరహాలరాజు నన్ను 'ప్రాణం' అంటాడు. తెలుసా?"

"అయితే నువ్వు అతన్ని ప్రేమిస్తున్నావా?"

"అవును."

"అయితే ఈ వేళ నాతో సినిమా కెందు కొచ్చావ్?"

"అడిగేవు కనుక."

"అంతేనా? ఇంకేమయినా ఉందా?"

"నాలుగేళ్ళుగ తెలిసిన మనిషివి అంతే!"

"అయితే నీతో రిక్షా ఎక్కాలన్నా సినిమాకు రావాలన్నా ముందు నాలుగేళ్ళ స్నేహం ఉండాలన్నమాట?"

"పిచ్చిగా మాట్లాడకు. అలా మాట్లాడే వాళ్ళంటే నా కసహ్యం."

"పోనీ రిక్షా దిగేయమంటావా?"

"తలొంచుకొని బుద్ధిగ కూర్చో. వరహాల రాజు ఇటే వస్తున్నాడు."

"విష్ చేస్తాను."

"నేను బ్రతకడం నీ కిష్టం లేదనుకుంటాను."

"నీలాంటి వాళ్ళుంటేనే కదా నాలాంటి బక్క వెధవలకు కాలక్షేపం."

"సిల్లీగ మాట్లాడకు—"

"సరే. ఇంక మాట్లాడితే అడుగు."

(ఇంతసేపు జరిగిన సంభాషణ వరహాలరాజు వినలేదు. రిక్షా పక్కనే సైకిలు మీద వస్తున్న వరహాలరాజు స్నేహితుడు సీతాపతి విన్నాడు.)

* * *

"మళ్ళీ కథా?"

"అవును కథే?"

"దేని గురించి?"

"ఒక జంతువు గురించి."

"చిత్రంగ మాట్లాడకు. ఆవు మీద వ్యాసంగానీ రాస్తున్నావా?"

"వరహాల రాజు చిత్రంగానే మాట్లాడతాడు. అతను రాసేది అక్షరాలా జంతువు గురించే."

"అదేదో సరిగ్గా చెప్పు. విని ఆనందిస్తాను?"

"వరహాల రాజు కథలు వినేందుకు బాగోవు చదివితేనే బాగుంటాయి."

"బోరుకొట్టక ముందు కథ చదువు."

"సరే! కాని ఈ కథ వినేముందు వరహాలరాజు సంగతి నువ్వు తెలుసుకోవాలి!"

"తప్పకుండా."

"వరహాలరాజీ మధ్య ప్రేమలో పడ్డాడు."

"విన్నాను విని సంతోషించాను."

"థాంక్స్!"

"ఇక కథ మొదలు పెట్టు."

"ఓ కే."

* * *

నేను ప్రేమించి కలలు కన్న పద్మ గురిమూసి నా గుండెపైన చావుదెబ్బ కొట్టి మరో డాక్టరు గాబుతో చెక్కేసిన రోజున జీవితంపైన ఇంత నిరాశను పెంచుకొన్నాను. కాని చిత్రమైన పరిస్థితుల్లో ఈ ప్రేమ గాయం నుంచి కోలుకోకముందే సరస్వతితో స్నేహం ఏర్పడింది.

హైదరాబాద్‌లో జగన్నాధం అండ్ బ్రదర్స్‌కి పెద్దపేరుంది. జగన్నాధం అనబడే మనిషి ప్రస్తుతం లేకపోయినా, ఆ కంపెనీ తాలూకు వ్యవహారాలు రాజారావు అనబడే ఒక టైగర్ చూస్తోంది. ఆ టైగరే ప్రస్తుతం ఆ కంపెనీకి మేనేజరు. సాక్షాత్తూ ఆ కంపెనీలోనే నేనూ పని చేస్తున్నాను. నాపనల్లా రోజల్లా కూర్చొని కంట్రాక్టర్ల తాలూకు లెక్కలు గట్రా రాసి, టైగర్‌చేత సంతకాలు పెట్టించుకొని అవి ఎవరికి చెందినవయితే వాళ్లకు చేర్చేపూచీ నాది.

సరస్వతికూడా జగన్నాథం అండ్ బ్రదర్స్‌లోనే టైపిస్టుగా పని చేస్తోంది. మేనేజరుగదిలో మిస్ జూలీ ఉంది. జూలీ కూడ టైపిస్టే, కానీ ఆ బొమ్మకి టైపు చెయ్యాల్సిన అవసరం లేకుండా చేశాడు రాజారావు. ఆ బొమ్మ రాజారావు ముందు గోళ్ళు గిల్లుకుంటూ చిరునవ్వులుచిందిస్తూ కూర్చోవాలి. సాధారణంగ రాజారావు ఎక్కడికైనా వెళ్ళేటప్పుడు జూలీని తీసుకెళతాడు! అందుచేత ఆమె చేయవలసిన తాలూకు పనికూడా సరస్వతే చేయాల్సి వస్తుంది. అందుచేత రోజు మొత్తంమీద సరస్వతికి ఖాళీదొరకడమే కష్టం. టైపు మిషను ఎప్పుడు టకటకమని శబ్దం చేస్తోంటే జోరున వర్షం కురుస్తున్నట్లుగ ఉంటుంది! ఎప్పుడైనా ఒక్కక్షణం ఆ మిషను కొట్టడం ఆపితే వాన వెలిసినట్లు గనూ ఉంటుంది నాకు. గత సంవత్సరంగా నే నిదే కంపెనీలో పనిచేస్తున్నా సరస్వతితో మాట్లాడి ఎరగను. అప్పుడప్పుడు అనంతం మాత్రం సరస్వతి దగ్గరకెళ్ళి కూర్చుని ఏవో తమాషాగా మాట్లాడి నవ్విస్తుంటాడు.

ఆ పూట అనంతం సరస్వతి సీటు కెదురుగ కూర్చొని ఏదో జోక్ కట్ చేశాడు. అప్పుడు సరస్వతి పక్కుమని నవ్వింది. నే నటుచూసి తల వం చు

కొన్నాను. ఫ్యాన్ తెచ్చిన కాఫీ అనంతం సరస్వతి త్రాగేరు. కంపెనీలో ఇంత మందిఉన్నా సరస్వతి తరచుగ అనంతం ఒక్కడితోనే మాట్లాడటంచేత అనంతానికి సరస్వతికి సంబంధం ఉందని ఒక గాలి కథ ప్రచారంలో లేకపోలేదు. విన్నదానికి ఆధారం దొరకందే మాత్రం ఏ విధమైన ప్రాముఖ్యతనూ నే నివ్వను కనుక ఆ విషయాన్నంతగా నేను పట్టించుకోలేదు.

అనంతం వెళ్ళిపోయాడు అతను నా సీటు వదలివెళ్ళిన కొన్ని నిమిషాల్లోనే మైగర్ దగ్గర్నుంచి పరస్వతికి పిలుపు వచ్చింది. సరస్వతి విసుగ్గా లేచి వెళ్లింది. మరికొన్ని నిమిషాల తర్వాత కొన్ని కాగితాలతో సహా తిరిగొచ్చి టైప్ మిషన్ ముందు దిగులుగ కూర్చుంది. నే నో ప్రక్క సరస్వతిని గమనిస్తూ నే చెక్కులు రాస్తున్నాను. సరస్వతి కొడుతున్న టైప్ మిషన్ వర్షం కురుస్తోంది. ఉన్నట్లుండి ఆ మిషన్ ఆగడంతో తలెత్తిచూశాను.

అపుడు సరస్వతి నా వంక చూసి సన్నగ నవ్వి అన్నది "ఇంకొన్ని ఈపూట పూర్తిచేసి కానీ ఇంటికి పోకూడదట సార్, ఇప్పటికే వేళ్లు పడిపోయాయి."

ఆ మాటలకు జాలనిపించింది నాకు.

"బాస్ ఆర్డర్ను ఎలా కాదనగలరు? కొట్టండి. తప్పదు" అన్నాను.

సరస్వతి చేతివేళ్ళు విరుచుకొంటూ అంది —"మీరు చెక్కులు రాయడం అయిపోయిందా?"

"లేదు, రోజులు తరబడిగ చెక్కులు రాపి జనోద్ధరణకే ఉపయోగపడుతున్నాను కానీ, నాకుమాత్రం ఏవిధమైన చెక్కులూ రావటంలేదు." అన్నాను.

"మీరు తమాషాగ మాట్లాడుతారు స్మండీ—" అందంగా నవ్వుతూ సరస్వతి అంది.

అంతలో మైగరటు రావటంతో ఎవరి పనితో వాళ్లు నిమగ్నులయ్యారు. మేనేజర్ హుందాగా నడుచుకొంటూ బయటకు వెళ్ళి కారు స్టార్టుచేసి వెళ్ళిపోయాడు.

నా ప్రక్క సీటులో ఉన్న ఆంజనేయులు అన్నాడు —"పాపం ఈ వేళ జూలీ ఆఫీసుకు రాలేదు, అందుచేత శ్రీవారు కారు ఎక్కారు"

సరస్వతి అన్నది "బాస్ లేకపోతే నాకు ఊపిరి తీసుకోవటం తేలిగ్గా ఉంటుంది."

నేను నవ్వేను.

"ఆ వున్నార్ చెప్పడంమర్చిపోయాను మీ కథ చదివేను" అన్నది.

"థాంక్స్. ఎలాఉందో చెప్పారు కాదు" అన్నాను.

"బాగుంది."

"మరోసారి థాంక్స్" అన్నాను.

"నన్ను గురుంచీ ఓ కథ రాయకూడదూ?" అడిగింది.

"మిమ్మల్ని గురించి కథ రాసేటంత విశేషం కనబడినరోజున తప్పకరాస్తాను."

"కాదండి సార్, సాయంత్రం నా క్కొంచెం పనుంది. మీ కెలాగూ టైపొచ్చు కదా! ఈ వర్క్ కొంచెం మీరు చేసి పెడితే సంతోషిస్తాను" అన్నది.

"అలాగే" అన్నాను మొహమాటంకొద్దీ.

సరస్వతి సరిగ్గా అయిదుకొడుతోంటే కుర్చీలోంచి లేవటం నేను ఆ మిషన్ ముందు అదే కుర్చీలో కూర్చోవటం జరిగింది.

ఆ విధంగా సరస్వతితో పరిచయం అయింది నాకు.

పది రోజుల తర్వాత సరస్వతి నన్నడిగింది,—"సాయంత్రం మీకేమైనా పనిగాని ఉందా?" అని.

"లేదు" అని చెప్పాను.

"మీతో కొంచెం మాట్లాడాలి. ఆఫీసవగనే బయట బస్టాపు దగ్గరే ఉండండి. నేను రాగానే కలపి ఏదైనా పార్కు కెళదాం!" అన్నది.

మొదట సందేహించి తర్వాత "అలాగే" అన్నాను.

అన్న ప్రకారంగ సరస్వతి బస్టాపు కొచ్చింది అయిదున్నర అవుతుండగా దరిదాపు పావు గంటపైన నుంచున్నా ఒక్క బస్సూ ఆపలేదు. అదీకాక కిక్కిరిసిన బస్సుల్ని చూసేక మరో గంటవరకు అన్న సంగతి మాత్రం తేలింది.

"బస్సు దొరుకుతుందన్న గ్యారంటీ లేదు సార్" అన్నది."

నేను మాట్లాడ లేదు. సరిగా అదే సమయంలో అటుగ ఒక రిక్షా వచ్చింది. సరస్వతి ఆ రిక్షాను పిలిచింది. మొదట తను రిక్షాను ఎందుకు పిలిచిందో అర్థం గాలేదు నాకు. తను రిక్షా ఎక్కి నా వంక చూస్తూ—"ఆదేమిటి అలా చూస్తున్నారు? ఎక్కండి స్వామీ! మళ్ళీ మన ఆఫీసు వెధవలెవరైనా చూడగలరు" అన్నది.

సరస్వతికి గల తెగింపూ ధైర్యమూ చూస్తే నా గుండె దడదడ లాడింది. నా ముందు కూర్చొని టైపు చేసే సరస్వతేనా అనిపించింది నాకా సమయంలో తను చెప్పినట్లుగనే రిక్షా యెక్కాను.

....పార్కు దగ్గర రిక్షా దిగేం!

లోపలికి వెళ్ళి లాన్లో కూర్చున్న కొన్ని నిమిషాలు మా ఇద్దరి మధ్యా మాటలు లేకుండా గడిచినయి. తర్వాత సరస్వతి అన్నది.

"ఏమిటో చాల చాల మాట్లాడాలను కొన్నానుగానీ ఒక్కటీ గుర్తు కొచ్చి చావడం లేదు!"

"ఇంతకీ దేనికి చెందిన విషయం మాట్లాడాలనుకొన్నారు?" అడిగేను.

"నన్ను గురించే!"

"అయితే చెప్పండి!" అన్నాను.

"నన్ను గురించి ఆఫీసులో అందరూ అనుకొన్నట్లుగనే మీరు అనుకొంటున్నారా?" అడిగింది జాలిగా. అప్పుడు సరస్వతి గొంతు కొద్దిగ వణికింది. ఆ సమయంలో నాకు సరస్వతి పైన జాలీదానితో బాటుగ సానుభూతి కలిగేయి.

"లేదు" అన్నాను.

"థాంక్ గాడ్! బ్రతికించేరు చూడండి సార్ అభిమానం అనేది ఎందుకు కలుగుతుందో తెలీదు గానీ మొదటిసారి మిమ్మల్ని చూసినప్పుడే ఒక మంచి మనిషిగ గుర్తించేను. అందుకే మీ స్నేహాన్ని అర్థిస్తున్నాను." అంది వణుకుతున్న గొంతుతో.

నేను నవ్వుగ నవ్వి చెప్పేను—


"మీతో స్నేహం చేయటం నాకెప్పుడూ ఇష్టమే" అన్నాను

సరస్వతి కళ్ళల్లో ఒక విచిత్రమైన వెలుగు చూశానప్పుడు.

"ఒప్పుకొన్నారు గనుక చెబుతున్నాను. నా పైన పూర్తి అధికారం మీకిస్తున్నాను"

"అంటే!" అడిగాను అర్థం కానట్లుగ.

"నన్ను గురించి జనం ఏమనుకుంటున్నారో తెలీకకాదు. చెయ్యని తప్పుకి పాపం నన్ను తరుముతుంటే అసహాయురాలినై పోయాను. అందుకే మిమ్మల్ని అర్థిస్తున్నాను. ఏ విషయంలోనైనా సరే నేను తప్పు చేస్తే మందలించి ఒక దారికి తెచ్చే బాధ్యత మీ పైన ఉంచుతున్నాను" అన్నది జీరపోయిన గొంతుతో తర్వాత సరస్వతి అకారణంలో వెక్కి-




వెక్కి ఏడ్వటం మొదలు పెట్టింది. నేను కంగారు పడ్డాను.

"ఏడవకండి సరస్వతీ! మీ మనసు చాల మంచిదని నాకు తెలుసు. మీకు మాటిస్తున్నాను, మీరు యెప్పుడు ఏవిధమైన సహాయం కావాల్సినా నేను సాయం చేస్తాను అలా ఏడవకండి" అంటూ ఓదార్చాను.

అప్పుడు సరస్వతి ఏడుపు మాని అన్నది—"అనంతం నా కంటే చాల చిన్నవాడు. కుర్రాడు ఏదో తమాషాగ మాట్లాడుతాడని ఓ తమ్ముడిలా చూస్తానతన్ని. కానీ వయసు తారతమ్యాన్ని కూడ గుర్తించకుండా అవాకులు చవాకులు మాట్లాడే వాళ్ళను ఉరి తీయాలనుంది నాకు."

నేను సన్నగ నవ్వి అన్నాను. "మీకు ఆవేశం చాల యెక్కువ!"

సరస్వతి నవ్వింది.

"బాధలోనే నాకు ఆవేశం యెక్కువవుతుంది సార్."

"సరే ఆలస్యం అయింది లేవండిక" అన్నాను, సరస్వతి నుంచుంది.

"మీకభ్యంతరం లేకపోతే ఇంటి వరకూ డ్రాప్ చేస్తారా?" అని అడిగింది.

"అలాగే" అని సరస్వతి వాళ్ళఇంటి దగ్గర దింపేను.

ఒక రోజున సరస్వతి అన్నది "నాకూ కథలు రాయాలని ఉంది. రాస్తే పడతాయంటారా?" అని.

"తప్పకుండా!"

కానీ నా కప్పుడు పద్మ గుర్తుకొచ్చింది. పద్మ కథలు రాస్తుందని మొదట్లో నేననుకోలేదు. నేను పద్మ అన్న చిట్టిబాబు కోసం వాళ్ళ ఇంటికి వెళ్ళేవాడిని కానీ అది నిజానికి పద్మను చూడాలనే కాంక్షతో నే నేను కథలు రాస్తానని తెలుసు కనుక ఒక రోజున ఓ కథరాసి చదవమన్నది. ఆ విధంగా కథలతో పద్మకు దగ్గరయ్యాను. పద్మచేత చాల కథలు రాయించేను. నా పర్యవేక్షణలో పద్మ రాయడం చేత నేను తరచుగరాసే శైలి ప్రభావం పద్మపైన పడింది. అది తెలీని చాలమంది నేనే పద్మ పేరున కథలు రాస్తానని అనుమానించారప్పట్లో.

అఫ్‌కోర్స్ పద్మ కథకీ. ఇప్పుడు రాసే దానికీ ఏవిధమైన సంబంధం లేదు గనుక అసలు కథ కొస్తాను.

—మూడు నెలలు గడిచిపోయినయి.

ఈ మూడు నెలల్లోను నేను సరస్వతి చాలాసార్లు పార్కులకీ, హోటళ్ళకీ వెళ్లేం. సరస్వతి కోరిక పై సినిమాకి వెళ్లేం. అయితే నాకు తెలీకుండానే నేను సరస్వతిని దగ్గరచేసుకున్నాను. నా మనసులో మా నింపుకొన్నాన. సరస్వతి పైన కొంత అధికారాన్ని చూపడం మొదలెట్టేను.

ఆఫీసులో అందరూ అనంతాన్ని మర్చిపోయారు. కథనాపైపు తిరిగింది. అయితే అందుకు నేనేమీ వర్రీ కాలేదు. నేను సరస్వతిని పెళ్ళిచేసుకోవడానికి నిశ్చయించుకొన్న కారణం సరస్వతిని— నావల్ల నష్టపోయేది ఏదీలేదు గనుక— బాధపడొద్దు అని చెప్పాను.

—లంచవర్లో సరస్వతి చెప్పింది "నేను రేపు ఆఫీసుకు రావడంలేదు. వీలుంటే మధ్యాన్నం ఓసారి మా ఇంటికి రండి"

"ఎందుకు?"

"అప్పుడు ఇంట్లో ఎవరూ ఉండరు. బోరుకొట్టి చస్తాను వంటరిగా. గనుక కాస్తంత ప్రాణం పోసి పోదురుగాని తప్పక వస్తారుకదూ?" అడిగింది.

"అసలు నువ్వెందుకు రావడంలేదు" అడిగేను.

"రావాలని లేదు" అన్నది నవ్వి.

మర్నాడు పర్మిషనుపెట్టి సరస్వతి ఇంటికి వెళ్ళాను. అప్పుడు సన్నగ చినుకులు పడుతున్నాయి. నేను కొంచెం తడిసేను. నన్ను చూస్తూనే,

"పాపం! తడిసిపోయారు. ఉండండి" అంటూ టవల్ తెచ్చి స్వయంగ తానే నా తలను తుడిచింది.

తర్వాత అన్నది "లోపలికి పదండి తల దువ్వుకొని పౌడరు వేసుకొందురు గాని!" సరస్వతి వెంటల పలికి వెళ్లాను. నేను తలదువ్వుకొంటూ ఉండగ అన్నది

"రాసనుకున్నా రాజా!"

నన మొదటిసారిగ ఏకవచనంతో పిలిచింది.

ఏదో విశేషం ఉందని గ్రహించేను. ఏక్షణం అయితే 'విశేషాన్ని' శంకించానో ఆదే సమయంలో నిగ్రహాన్ని కోల్పోయాను. సరస్వతి నా అవస్థను గ్రహించిన దానిలా చిలిపిగ నవ్వుకొంటే చిరుకోపాన్ని నటించి దగ్గరగ తీసుకొన్నాని. అంతవరకూ ఊరుకొన్నది గానీ 'నా పై' ప్రయత్నాన్ని పడనివ్వక కొంచెం మందలింపుగ అన్నది.

'ఏంటిది? పెళ్ళికాని పిల్లననితెలీదూ? అయ్యో పెళ్ళయ్యేవరకూ ఇంతవరకే నీకున్న హక్కు" అన్నది.

దరిదాపు సాయంత్రం వరకు అక్కడే ఉన్నాను. ఆయిదవుతుండగ అద్దె గదికి చేరుకున్నాను నేను.

* * *

"—ఆపుకథ!"

"ఏం?"

"ఏదో జంతువు గురించి రాసేనన్నావ్ అదెక్కడా కనబడదేం?"

"తొందరపడకు అసలుకథలోకింకా రాలేదు"

"ఇంకెప్పుడొస్తావ్?"

"ఇంటే తెలుస్తుంది"

"త్వరగ చదువుమరి!

* * *

ఆ పూట సీటులో వత్తిడి ఎక్కువగ ఉండటంచేత లంచవర్లో కూడ సీటొదిలేను కాదు.

సరస్వతి కాళీగ కూర్చుని ఏదో పుస్తకం తిరగేస్తోంది.

సరస్వతి 'హలో' అన్న మాటకు తలెత్తిచూశాను. సరస్వతి ముందొక శాల్తీనిల్చొని ఉంది.

ఆ శాల్తీని చూడగానే నాకు ఒళ్ళు గగుర్పొడిచింది. శరీరం బాగ బలిసి సీమపందిలా ఉన్న తల ఉన్న పద్ధతి తీరు భయంకరంగ ఉంది.

తలపైకి వెంట్రుకలు మొహంపైకి జూలాయి వెధవకి పడ్డట్టుగా పడినయి. దానిని ఆ శాల్తీ లక్ష్యపెట్టలేదు. నుదురు వెడల్పుగాను చెంపలు కోలగనూ పై రెండు పళ్ళు బయటపడి చూడ్డానికి కంగారు కలిగించేలా ఉన్నాడు. జుగుప్స అనేపదం విన్నాను కానీ అదెక్కడి నుంచి పుడుతుంతో ఎప్పుడూ ఆలోచించలేదు. ఆ మొహం చూపిన తర్వాత ఆలోచించకుండానే అది తెలిసింది.

వాడి మొహం అయిదారు అడ్డ మృగాలు, ఏడెనిమిది నీటి పందులు కలియబడి కొట్టుకుంటున్న దృశ్యంలానూ అగుపించింది నాకు. అదే సమయంలో మరో చిత్రమైన అనుమానమూ కలిగింది. వేటిపైన మోజుగల ఏ విదేశీ దొరబాబైనా ఈ మనిషిని చూస్తే ఇదేదో కొత్తతరహా జంతువుకి మోజుపడి కాల్చివేయగల ప్రమాదం లేకపోలేదనిపించింది.

తిరిగి ఆ మనిషి మొహంలోకి చూడాలంటే భయం అనిపించింది.

అరగంటపైగా సరస్వతితో మాట్లాడేడు. అలాటి పశువుని సరస్వతి ఎంగేజ్ చేసి మాట్లాడటం నిజానికి నాకు పెద్ద బాధ కలిగింది.

వాడు వెళ్ళిపోయేక అడిగాను" ఎవరతను?

సరస్వతి వెంటనే సమాధానం ఇచ్చింది. "తెలిసిన మనిషి."

సరస్వతి సమాధానం నన్ను కొరడాతో కొట్టినట్లయింది. దెబ్బ తిన్నట్లుగా చూసేను.

"సమాధానం చెప్పవలసిన పద్ధతి అదికాదు" కోపంగా అన్నాను.

"ఎలా చెప్పాలట" కసుగ్గా అడిగింది.

"ఆ జంతువు ఎవరని అడిగాను"

"అది జంతువు కాదు. ఓ విశేష పేరు. గిరి"

"ఏం చేస్తుంటాడు"

"గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడు"

"ఎలా తెలుసు"

"చాలాగొప్పగా తెలుసు" మా ఇంటి పక్కనే ఉండే వాడు."

"మనిషి కరుణంగా ఉన్నాడు."

"అత వెలా వుంటే మీ కెందుకు"

"అతనితో నువ్వు మాట్లాడటం నా కిష్టంలేదు."

"ఎందుకని"

"కూడగావే చెడ్డ అభిప్రాయం కలిగింది."

"........" మాట్లాడలేదు.

"ఇంకెప్పుడూ అతన్ని ఇటు రావద్దని చెప్పు."

"....అలాగే" అన్నది.

కానీ సరస్వతి మాట్లాడిన తీరులో "నువ్వెంత" అనేఅర్థం స్ఫురించి మనసు కష్టపెట్టుకొన్నాను. అదీకాక నే నిక్కడ మర్లో వర్ణాన్నికూడ కనుక్కొన్నాను— ఆడదానికి మనసివ్వడం పర్వాలేదు. మనసిచ్చినట్లు ఆడదానికి తెలిస్తే మగవాడుగ ఉంటడు. చనువు పెరుగుతుంది. దానితో మనసులు దగ్గరౌతాయి. కానీ అదే సమయంలో మనసులు చులకనౌతను—బాధ పడ్డాను ఆ వరువకి.

వారంరోజులు గడిచిపోయా. కారణం లేకుండా సరస్వతి ప్రతి చిన్న విషయం లోను రుసరుసలాడ్డం గమనించేను.

పద్దనుకొన్నా సరస్వతిని గూర్చిన ఆలోచనలు నా మనసును తింటుంటే పిచ్చి పట్టినట్లుగ ఉంది.

ఆ సాయంత్రంఅన్నాను సరస్వతితో —"వారం రోజు లీ మధ్య అదోలా ఉంటున్నావ్? కారణం చెప్పగలవా సరస్వతీ."

"మీ అనుమానాన్ని చూస్తే నా కసహ్యం."

"అంటే" అడిగేను.

"ఎంతసేపు వాడితో మాట్లాడకు. వీడితో మాట్లాడకు అని చెప్తారే గాని. అసలు ఉద్యోగమే మాన్పించే ప్రయత్నం ఎందుకు చెయ్యరు"



"అంటే" అన్నాను.

"మన పెళ్ళి విషయంఆలోచించి త్వరగా ఏ సంగతీ చెప్పండి". నేను మాటాడలేను.

సరస్వతి నిష్ఠూరంగా అన్నది— "దానికి మాత్రం సమాధానం చెప్పడానికి నోరురాదు."

"సాయంత్రం పార్కు కెడదాం వస్తావా" అన్నాను.

"ఇప్పటి కల్లరయింది చాలు స్వామీ మీరే విషయం తెల్చేవరకు నేను ఎక్కడి రాను" అన్నది సరస్వతి.

నాకు చెడ్డ చిరా కనిపించింది.

—తోచక ఆ సాయంత్రం ఒంటరిగ నడుస్తోంటే రెడ్డి కనిపించాడు.

రెడ్డి వయసులో నాకంటే పదేళ్లు పెద్ద వాడేఅయినా నాకుస్నేహితుడు. ప్రస్తుతం ఉన్న ఆఫీసరు గిరి వెలగబెడుతున్నాడు. కులాసా పురుషుడు. కాలంతో ప్రమేయం లేకుండా ఎప్పుడూ నవరసాల్లోనూ ఉన్న 'సారా'న్ని సేవిస్తుంటాడు. ఇన్ని మంచి లక్షణాలు గల రెడ్డితో స్నేహం ఉన్నా నే నెప్పుడూ ఒక్క మందు ముందుతప్ప మిగిలిన వ్యాపకాలముందు తలొంచలేదు. ముందుగ మందు తరువాత ఆరోగ్యం అన్న ప్రిన్సిపుల్ గలవాడిని నేను.

నాకు తాగే మనిషన్నా తాగడమన్నా చెడ్డ సరదా కానీ, ఈ సరదాలోని అనుభవం తెలీక తాగేవాళ్ళనిచూసి మనసులో జాలిపడుతుంటాను. పతివ్రతల్లా నీతి చంద్రికల్ని వల్లించే ఫూల్స్‌నిచూసి జాలిపడుతూ ఉంటాను.

రెడ్డితోబాటుగ అతనింటికి వెళ్ళాను. అతనిభార్య వూళ్ళోలేని కారణాన నిరభ్యంతరంగానూ, ధైర్యంగానూ సీసాల ముందు నేనూ, రెడ్డి ఆనందంగా కూర్చున్నాం.

రెడ్డి సిగరెట్టు వెలిగించి అన్నాడు— "నీ గురించి ఈ మధ్య చాలా విన్నాను."

"ఏమని"

"ప్రేమలో పడ్డావని"

నేను నవ్వేను గ్లాసును కిందపెట్టేసి

రెడ్డి లేచి నుంచున్నాడు. సిగరెట్టు పొగని అందంగా గాలిలోకి వదిలి కిటికి దగ్గరగా నడుస్తూ అన్నాడు—"నీ ప్రియురాలి పేరు తెలుసుకోవచ్చునా"

"తప్పకుండాను, ఆ అమ్మాయి పేరు సరస్వతి"

రెడ్డి మాట్లాడలేదు. మెల్లగా డ్రాయర్ వరకు నడిచివచ్చి కొన్నిక్షణాలు సందేహంగా నా వంకచూసి సొరుగులోంచి ఓ ఫోటో తీశాడు. నా దగ్గరగావస్తూ — "ఈ అమ్మాయే గదూ" అని అడిగేడు.

నేను ఉలిక్కిపడ్డాను. అది సరస్వతి ఫొటో.

నే ననుమానంగా రెడ్డి ముఖంలోకి చూశాను.

రెడ్డి చాలా సీరియస్‌గామారిపోయాడు. నా కెదురుగా కూర్చున్నాడు.

"ఈ ఫోటో నావగ్గర కెలావచ్చిందని అడగవేం" అన్నాను.

నా కంతా అయోమయంగా ఉంది.

రెడ్డి అన్నాడు—"ఆల్‌రైట్. నేనే చెబుతాను. గుండె దిటవు చేసుకొని స్టడీగవిను. కేవలం నువ్వు నాకు స్నేహితుడివి. గనుక చెప్పేందుకు సాహసిస్తున్నాను. మరో చికెన్ హార్టెడ్ వాడికైతే ఈ కథ చెప్పకపోదును..."

కొంచెం ముందుకు వంగి అడిగేను—"ఫర్వాలేదు చెప్పు."

"నేను వేటగాణ్ణని తెలుసుగా?"

"తెలుసు?"

"అడవిలో జంతువుల్ని వాటితో బాటుగా నిత్యజీవితంలో అందం రూపంలో ఉన్న ఆకారాన్నీ వేటాడ్డం నాకు హాబీ!"

"అయితే?"

"పులి నైజం తెలుసా నీకు?"

"నేను వేటగాణ్ణి కాను."

"డోంట్ వర్రీ! అదీ నేనే చెబుతాను. మొట్టమొదట మనిషిని చూసినపుడు పులి కూడా గజగజ వణుకుతుంది. కానీ ఒక మనిషిని తిన్న తర్వాత పులికి ప్రతీ మనిషీ ఒక జంతికలా అగుపిస్తాడు. ఆడది కూడ అంతే! బీకేర్ ఫుల్ మై బాయ్!"

"ఏమిటి నువ్వనేది? అర్థం కావడం లేదు."

"....కావడం లేదూ? అయితే అరటి పండు ఒలిచి చేతిలో పెడతాను. విను— నేను సరస్వతి ఉంటున్న యింట్లోనే అద్దెకుండే వాడిని. అప్పుడు సరస్వతి చాల చిన్నది కావడంచేత చనువుగా నా దగ్గర కొచ్చేది. నేను కొక్కిరాయి వెధవనని నీకు తెలుసు. సరస్వతి రజస్వల అయిన కొత్తలో నేనొక కొత్త చీర కొనిచ్చి దాని మనసు నాకట్టుకొన్న కారణంగా ఆ ఋణాన్ని సరస్వతి ఆట్టే రోజులు ఆట్టే పెట్టుకోలేదు. ఒకరోజున సరస్వతిని కింద వరండాలో చూసి నా గదిలోకి పిలిచేను. సరస్వతి వచ్చింది. సరస్వతిని చుట్టగ చుట్టి గది తలుపులు వేశాను. సరస్వతి ముందు బెదిరినట్లు కనబడినా తర్వాత నా చర్యల్ని మాత్రం అభ్యంతర పెట్టలేదు. అయితే సరస్వతి తిరిగి నా ఛాయలకు కూడా రాకపోవడంతో నాకు కోపం వచ్చి అల్లరి పెట్టడానికి ప్రయత్నించాను. అప్పుడు వాళ్లు యిల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయారు. అయినా సరస్వతిపై నేనొక కన్ను వేసే ఉంచాను. సరస్వతికి చదువు పూర్తయింది. ఉద్యోగం కోసం ప్రయత్నమూ చేసింది. అయితే అందుకుగాను మరో టైగర్‌కి తన్ను తానే సరస్వతి పణంగ పెట్టుకొంది. ఆ టైగర్ పేరు రాజారావు. మీ కంపెనీ మేనేజర్...."
రెడ్డి ఆగేడు

నా బుర్ర గిర్రున తిరుగుతోంది.

రెడ్డిగాడు చెబుతున్నది నిజమా? ఎదురుగా ఉన్న మిగిలిన మందుని కాస్తా నిమిషంలో పట్టించేశాను.

ఇంత కాలంగా రెడ్డి పైకి ఉన్న అభిమానం ఆ క్షణంలో మైనంలా కరిగిపోయింది. రెడ్డినీ, రాజారావునీ నరికేయాలని ఉంది. వాళ్ళ చర్మాన్ని ఒలిచి పెట్రోలు పోసి తగల బెట్టాలని ఉంది నాకు.

అమాయకంగా ఉండే సరస్వతి వెనుక ఇంత భయంకరమైన కథ ఉందంటే నమ్మలేక పోయాను.

"రాస్కెల్...." అన్నాను పళ్ళు కొరుకుతూ.

"నన్నేనా? తిట్టు. నరుకు. కానీ నేను చెప్పింది అక్షరాల నిజం. కానీ ఒరేయ్ వరహాల రాజూ! జీవితం అంటే కథ రాసినంత తేలిక కాదురా బాబూ! కథలో సన్నివేశాన్ని కథకుడు తనకు నచ్చినట్లు మలచుకొంటాడు. జీవితంలో సన్నివేశాలు నీకు నాకు నచ్చినట్లు జరగవు. నువ్వు సరస్వతిని ప్రేమించేవని తెలీగానే ఆ పిల్ల గురించి తెలిసిన వాడిని గనుక ఆందోళన పడ్డాను. నువ్వు ప్రాణంగా ప్రేమిస్తున్న మనిషి బ్రతుకును గతంలో మంట గలిపిన రాక్షసుణ్ణి నేనే అయినందుకు చాల బాధ పడ్డాను."

"నువ్వు చెప్పినదంతా నమ్మేదా రెడ్డీ? నిప్పులా రాజుకొంటున్న బాధని అణచుకోవడానికి ప్రయత్నం చేస్తూ అడిగేను.

రెడ్డి తమాషాగా నవ్వేడు.

"తప్పు చేసే మనుషుల్ని నేను క్షమించను. కానీ తప్పు చేయటం అంటే చెడ్డ సరదా నాకు. నాకు తెలిసినంతవరకు రెడ్డి రాజారావు అనే యిద్దరు కథానాయకుల కోరికల్ని ఏ విధమైన అభ్యంతరమూ లేకుండా తీర్చిన కథానాయిక సరస్వతి. ఒక వేళ నువ్వు నమ్మకపోతే వెళ్ళి అప్పట్లో సరస్వతి ఉన్న యింటివాళ్ళ నడుగు. కథ తెలుస్తుంది."

అపుడు నాకు హార్ట్ ఎటాక్ వస్తే బాగుండుననిపించింది. నేను అపారంగా ప్రేమించిన సరస్వతి 'కథ' యింత దారుణంగా ఉంటుందని నేనెప్పుడూ కలలో కూడా అనుకోలేదు. తేలిక సరస్వతితో యింత సాంగత్యాన్ని పెంచుకొన్నాను. ఈ రోజున సరస్వతి చరిత్ర నలుగురికీ యింత బాహాటంగా తెలీకపోయినా నావల్ల మాత్రం ఈ రోజున సరస్వతి అల్లరైంది. కనుక సరస్వతికి నా బ్రతుకులో స్థానం యివ్వక తప్పదు.

సరస్వతి జీవితంలో నేను ప్రవేశించక ముందు తను ఎలాంటిదైనా భరించే ఓర్పు నాకుంది. సరస్వతి గతంతో నాకు సంబంధం లేదు. నేను తన జీవితంలో ప్రవేశించాను. కనుక అప్పట్నించీ సరస్వతి ఏ తప్పూ చెయ్యకుండా ఉంటే చాలు! అనుకొన్నాను.

రెడ్డి అడిగాడు—"ఏమిటో ఆలోచిస్తున్నావ్?"

"రెడ్డీ! ప్రవహించే వాగుకెప్పుడూ గట్లు తెంచుకోవాలని ఉంటుంది. ఏ దౌర్భాగ్యుడైనా దాని ప్రయత్నానికి చేయూతనిచ్చి గండికొడితే వాగు గట్లు తెగి తన గమ్యాల్ని కోల్పోతుంది. దాని వల్ల జరిగే నష్టం అపాపికి అవసరం లేదు." అన్నాను.

"అర్థం కావడం లేదు" అన్నాడు రెడ్డి.

"అవును రెడ్డీ! నీలాటి వాడి కర్థం అయ్యే కథ గాదిది. నిజం కూడాను ఆడపిల్లల చుట్టూ నీలాటి తోడేళ్ళున్నంత కాలం ఆడపిల్లల బ్రతుకులు గట్లు తెగిన వాగుల్లాగే గతి తప్పి తీరాలి."

"నీకు ముందే చెప్పాను నన్ను తిట్టమని."

"నీలోని బలహీనతని ఎత్తి చూపే హక్కుగానీ అధికారంగానీ నాకు లేవు."

"అంతకీ నువ్వు ఏం చెయ్యదలుచుకొన్నావ్?"

"త్యాగమా?" అడిగేను.

నాకు రెడ్డిని మాట్ చెయ్యాలనిపించింది.

"అవును రెడ్డీ! ఇది నమ్మాటికీ త్యాగమే! కాదన గలవా? ఒక మనిషి చేసిన త్యాగాన్ని చూసి ఈ లోకం నవ్వినా కనీసం పాటి మనిషెవడైనా దాన్ని గుర్తిస్తే ఆ త్యాగానికి కొంతైనా విలువ ఉంటుంది. ఎవరేమనుకున్నా నాకు భయం లేదు. సరస్వతిని నేను ఆదరిస్తాను."

"విష్‌యూ గుడ్‌లక్!" అన్నాడు రెడ్డి."

నేను రాత్రి తొమ్మిదవుతుండగా రెడ్డి హోటలించుకొని బయట పడ్డాను.

చికాగ్గా వుంది. నడుస్తున్నాను. ఎదురుగా సైకిలు మీద సీతాపతి వచ్చి ఆగేడు.

"ఏమిటి?" అడిగేను.

సీతాపతి ఎక్కువగా మాట్లాడలేదు.

"అటువెడుతున్న రిక్షాను చూడు. చిత్రమైన సంభాషణ విన్నాను. అదేమిటో తర్వాత చెప్తాను. ముందు ఈ సైకిలెక్కి అందులో ఉన్న మనిషిని చూసి తలొంచుకొని తిరిగిరా!" అన్నాడు.

సైకిలెక్కి వెళ్ళాను రిక్షా పక్కగా. రిక్షాలో సరస్వ....పక్కగా నేను జంతువుగా భావించే గిరి.

నాకా సమయంలో రిక్షా పైన పెట్రోలు పోసి తగుల బెట్టాలనిపించింది.

సరస్వతి నన్ను చూసి తలొంచుకొంది.

విరక్తిగ వెనక్కు తిరిగాను.

* * *

"వరహాలరాజుకు రెండు చెంపలూ పగిలాయన్న మాట!"

"అంటే!"

"వర్మ ఒక చెంప సరస్వతి రెండో చెంపా పెట్టారని అర్థం."

"నిజమే!"

"మళ్ళీ ప్రేమించు ఈసారి నెత్తి పగిలే దెబ్బ తినొచ్చు!"

"నో! వరహాలరాజు బుద్ధి మంతుడయ్యాడు. ఇక ప్రేమించడు."

"చిన్న అనుమానం!"

"ఏమిటి!"

"సరస్వతి మనస్తత్వం నాకు అర్థం గాలేదు."

"అంటే!"

"వరహాలరాజు తనని ప్రేమిస్తున్నాడని తెలిసే సరస్వతి గిరితో స్నేహం ఎందుకు చేసింది?"

"ఆడది ఒకసారి దారితప్పితే మాస్టర్ అయిపోతుంది. మగాడ్ని గడ్డిపరకలా తనకు తోచిన విధంగా మలుచుకొనే శక్తి దాని కొస్తుంది. సరస్వతి వరహాలరాజును స్ప్రిప్రియర్‌గ ప్రేమించలేదు-కేవలం తాను కూడ వివాహితనేని లోకానికి చెప్పుకొనేందుకు కావాల్సిన విళ్ళకోసం వరహాలరాజు పైకి వల విసిరింది. సరస్వతి కొంచెం జాగ్రత్త పడుంటే-వరహాలరాజు మాన్ ఈటర్‌కి ఆహుతయి పోయేవాడు."

"వెరీసారీ! వరహాలరాజు సరస్వతిని దూరం చేసుకొన్నట్లేనా!"

"గండి చిన్నదైతే బాగుచేయడానికి అవకాశం ఉంది. అపుడు వాగుని గట్టుల మధ్యే ప్రవహించేలా అదుపులో పెట్టొచ్చు! కానీ గండిలోని వాగుపూర్తిగా బయట పడిపోయి వాగు రూపాన్నే పోగొట్టుకొంటే మిగిలే దాన్ని చూసి జాలిపడ్డమే! సంస్కరించాలనుకొన్న ఆశ రూపంలేని ఆశగానే మిగిలిపోయింది."

"కథ బాగుంది. ఈ కథకి పేరు నేను పెడతాను."

"పాఠకుల చేత కథలకు పేరు పెట్టించేంత చేతకాని వాడుకాడు వరహాలరాజు. ఆల్‌రైట్ ఇక వాదించకు మళ్ళీ కథ కథ రిసీవరకు సెలవు తీసుకొంటున్నాను."

